ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 20.03.2026 సమయం : 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉత్తరప్రదేశ్, బృందావనంలోని రామకృష్ణ మిషన్ సేవాశ్రమం ఆసుపత్రిలో కొత్తగా నిర్మించిన ఆంకాలజీ బ్లాక్ ను రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఈరోజు ప్రారంభించారు.

2. ఏడు వేల 200 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 'సింటర్డ్ రేర్ ఎర్త్ పర్మనెంట్ మాగ్నెట్ల' తయారీ పథకాన్ని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రారంభిస్తోంది.

3. తెలంగాణ ప్రభుత్వం ఈరోజు శాసనసభలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది.

4. ఈరోజు ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని పాటిస్తున్నారు.

**PREZ - ONCOLOGY**

ఉత్తరప్రదేశ్, బృందావనంలోని రామకృష్ణ మిషన్ సేవాశ్రమం ఆసుపత్రిలో కొత్తగా నిర్మించిన 'నంద్ కిషోర్ సోమాని ఆంకాలజీ బ్లాక్'ను రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఈరోజు ప్రారంభించారు. బృందావన ప్రాంతంలో క్యాన్సర్ వైద్య సదుపాయాలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ఈ కొత్త ఆంకాలజీ బ్లాక్‌ను ఏర్పాటు చేశారు. క్యాన్సర్ బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించడంలో ఈ విభాగం కీలక పాత్ర పోషించనుంది. రాష్ట్రపతి ఈ ఉదయం ప్రేమానంద్ జీ మహారాజ్ ఆశ్రమాన్ని సందర్శించారు. ఈరోజు సాయంత్రం రాష్ట్రపతి వాత్సల్య గ్రామ్ ను సందర్శిస్తారు. వృద్ధులు, మహిళలు, పిల్లల సంక్షేమం కోసం కృషి చేసే ఈ సంస్థ సేవా కార్యక్రమాలను స్వయంగా పరిశీలిస్తారు. నిన్నటి నుండి మూడు రోజుల పాటు ఉత్తరప్రదేశ్‌లో

పర్యటిస్తున్న రాష్ట్రపతి, పలు ఆధ్యాత్మిక, సామాజిక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

NSD

**HEAVY INDUSTRIES - MAGNET MANUFACTURING**

దేశీయంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎలక్ట్రిక్ వాహనాలు, రక్షణ రంగంలో కీలకమైన 'రేర్ ఎర్త్ పర్మనెంట్ మాగ్నెట్ల' తయారీని ప్రోత్సహించేందుకు భారీ నిధులతో గ్లోబల్ టెండర్లను ఆహ్వానించింది. భారత భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ 7 వేల 200 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 'సింటర్డ్ రేర్ ఎర్త్ పర్మనెంట్ మాగ్నెట్ల' తయారీ పథకాన్ని అమలు చేస్తోంది. దీని కింద ఏడాదికి 6 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అంతర్జాతీయ బిడ్లను ఆహ్వానించింది. బిడ్ల సమర్పణకు మే 28 ఆఖరి తేదీ. ఏప్రిల్ 7న ప్రీ-బిడ్ సమావేశం నిర్వహిస్తారు. ఎంపికైన సంస్థలకు పెట్టుబడి సబ్సిడీతో పాటు, విక్రయాల ఆధారిత ప్రోత్సాహకాలు అందుతాయి. ఈ పథకం ద్వారా దిగుమతులపై ఆధారపడటం తగ్గి, అంతర్జాతీయ మార్కెట్లో భారత్ శక్తివంతమైన తయారీ కేంద్రంగా అవతరిస్తుంది.

NSD

**MEA- BRIEFING**

గల్ఫ్ ప్రాంతంలోని ఇంధన మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడుల పట్ల భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ దాడులను "తీవ్ర కలత కలిగించేవి" గా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అభివర్ణించారు. ఇప్పటికే అనిశ్చితంగా ఉన్న ప్రపంచ ఇంధన రంగాన్ని ఈ దాడులు మరింత అస్థిరపరిచే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇటువంటి దాడులు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, వీటిని వెంటనే నిలిపివేయాలని అన్నారు. దేశీయంగా ఎల్పిజి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, పశ్చిమాసియా పరిస్థితులపై ప్రపంచ దేశాల నాయకులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు.

**Byte- Randhir Jaiswal**

ఆఫ్ఘనిస్తాన్‌పై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడులను భారత్ ఖండించింది. పౌరులను లక్ష్యంగా చేసుకుని, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించే ఇటువంటి అమానవీయ దాడులను భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని చెప్పారు.

**Byte- Randhir Jaiswal**

ఇరాన్‌లో వైద్య విద్య అభ్యసిస్తున్న కాశ్మీరీ విద్యార్థినులతో సహా పెద్ద సంఖ్యలో ఉన్న భారతీయ విద్యార్థులను ఆదుకోవడానికి భారత్ శాయశక్తులా ప్రయత్నిస్తోందని జైస్వాల్ తెలిపారు.

NSD

**ISRAEL-IRAN- ATTACK**

ఇరాన్ రాజధాని టెహ్రాన్ పరిసర ప్రాంతాల్లో ఈరోజు భారీ పేలుళ్లు సంభవించాయి. ఇరాన్‌లోని ప్రధాన గ్యాస్ క్షేత్రాలపై దాడులు చేయబోమని ఇజ్రాయెల్ సంకేతాలు ఇచ్చిన మరుసటి రోజే ఈ దాడులు జరగడం గమనార్హం. దీనికి ప్రతిచర్యగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై క్షిపణి వర్షం కురిపిస్తోంది. హైఫా నుండి గలిలీ వరకు, అలాగే లెబనాన్ సరిహద్దు ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక సైరన్లు మ్రోగుతూనే ఉన్నాయి. దుబాయ్‌లో ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనల సమయంలో విదేశీ దాడులను అక్కడి గగనతల రక్షణ వ్యవస్థలు తిప్పికొట్టాయి. సౌదీ అరేబియా, ఖతార్, కువైట్, యూఏఈ లలోని ఇంధన కేంద్రాలపై దాడులు జరిపింది. సముద్ర జలాల్లో ప్రయాణిస్తున్న నౌకలను కూడా లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఈ పరిణామాలపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అత్యవసర సమావేశాన్ని నిర్వహించింది. దాడులను వెంటనే నిలిపివేయాలని గల్ఫ్ దేశాలు ఇరాన్‌ను కోరాయి. ఇదే సమయంలో, ఆర్థిక స్థిరత్వానికి విఘాతం కలిగించేలా కుట్ర పన్నిన హెజ్బొల్లా, ఇరాన్ అనుబంధ నెట్‌వర్క్ ను యూఏఈ ఛేదించింది.

NSD

**తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు**

తెలంగాణ ప్రభుత్వం ఈరోజు శాసనసభలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టి ప్రసంగాన్ని ప్రారంభించారు. అంతకుముందు రాష్ట్ర మంత్రి వర్గం సమావేశమై బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. అటు శాసనమండలిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

డెస్క్

**NADDA- ORAL HEALTH**

ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి. నడ్డా ప్రజలకు కీలక సందేశాన్ని ఇచ్చారు. నోటి పరిశుభ్రత అనేది కేవలం ప్రకాశవంతమైన చిరునవ్వు కోసమే కాకుండా, మనిషి సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో కీలకమని అన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా బ్రష్ చేయడం, చక్కెర శాతం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను పరిమితం చేయడం, క్రమబద్ధంగా దంతవైద్యుని సంప్రదించడం వంటి సాధారణ అలవాట్లు నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని సామాజిక మాధ్యమంలో తెలిపారు. మంచి నోటి సంరక్షణ అనేది మొత్తం శరీర ఆరోగ్యాన్ని కాపాడుతుందని, కాబట్టి ఈ దినోత్సవాన్ని ఒక అవకాశంగా తీసుకుని ప్రతి ఒక్కరూ నోటి పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

NSD

**IMD**

ఈరోజు పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో కూడా భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని తెలిపింది. ఉత్తర, మధ్య భారతంలోని పలు ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని IMD తెలిపింది. కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్, కేరళ, మాహే ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో కూడా పిడుగులతో కూడిన వర్షాలు

పడవచ్చని వాతావరణ శాఖ పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వడగళ్ల వాన కురిసే సమయంలో సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అధికారులు సూచించారు.

NSD

**US BILL -FOREIGN STUDENTS**

అమెరికా చట్ట విధాన కర్తలు విదేశీ విద్యార్థులకు OPT కార్యక్రమం కోసం ద్విపక్ష బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ద్వారా విదేశీ పట్టభద్రులు—ప్రత్యేకంగా భారతీయులు—అమెరికాలోనే పని అవకాశాలు పొందేలా చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. OPT కార్యక్రమాన్ని చట్టబద్ధం చేయడం ద్వారా విద్యార్థులు, విశ్వవిద్యాలయాలు, ఉద్యోగదాతలకు స్థిరత్వం కల్పించాలనేది లక్ష్యం. ఈ చట్టం ప్రకారం, అంతర్జాతీయ విద్యార్థులు తమ చదువు పూర్తయ్యాక కూడా తమ రంగానికి సంబంధించిన ఉద్యోగ అనుమతిని పొందవచ్చు. ఇప్పటి వరకు OPT నియమాలు పరిపాలనా నిర్ణయాల ఆధారంగా కొనసాగుతున్నాయని, ఇప్పుడు వాటిని చట్టబద్ధం చేయాలని ఈ బిల్లు ద్వారా ప్రతిపాదిస్తున్నారు.

NSD

**INDIGO-ADVISORY**

ఢిల్లీలో వాతావరణ మార్పుల కారణంగా విమాన సర్వీసులపై ప్రభావం పడే అవకాశం ఉందని ఇండిగో సంస్థ సామాజిక మాధ్యమ వేదికగా వెల్లడించింది. వాతావరణం అనుకూలించకపోవడం వల్ల విమానాల రాకపోకల్లో ఆలస్యం జరగవచ్చని పేర్కొంది. విమానాశ్రయానికి బయలుదేరే ముందే ప్రయాణీకులు తమ ఫ్లైట్ స్టేటస్ ను ఆన్‌లైన్‌లో సరిచూసుకోవాలని సంస్థ కోరింది. వర్షం కారణంగా విమానాశ్రయానికి వెళ్లే దారిలో ట్రాఫిక్ నెమ్మదించే అవకాశం ఉన్నందున, ప్రయాణీకులు ముందే బయలుదేరాలని సూచించింది.

NSD

**NATIONAL PARA ATHLETICS**

ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో జరుగుతున్న 24వ సీనియర్ నేషనల్ పారా అథ్లెటిక్స్

ఛాంపియన్‌షిప్-2026లో అరుణాచల్ ప్రదేశ్ క్రీడాకారుడు అద్భుత ప్రదర్శన కనబరిచారు. లాంగ్‌డింగ్ జిల్లాకు చెందిన టింగోంగ్ వాంగ్‌పాన్ పురుషుల 100 మీటర్ల T35 విభాగంలో స్వర్ణ పతకాన్ని సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. ఈ పోటీల కోసం అరుణాచల్ ప్రదేశ్ నుండి 22 మంది సభ్యులతో కూడిన పారా అథ్లెటిక్స్ బృందం ఈనెల 17న భువనేశ్వర్ బయలుదేరి వెళ్లింది.

NSD

**BISHAL :: MADHVI DP-I 20.03.2026**

**PREZ - ONCOLOGY**

President Droupadi Murmu today inaugurated the Nand Kishor Somani Oncology Block at Ramakrishna Mission Sevashrama Hospital in Vrindavan, Uttar Pradesh. The new Oncology Block of Ramakrishna Mission Sevashram is aimed at strengthening cancer care facilities in the region. The Oncology Block is equipped with advanced radiotherapy and diagnostic facilities. The President is on a three-day visit to Uttar Pradesh from yesterday. Earlier in the morning, President Murmu visited Premanand Ji Maharaj Ashram. She also visited the Samadhi of Neeb Karori Baba in Vrindavan and paid floral tributes. In the evening, President Murmu will visit Vatsalya Gram, a welfare organisation which works for the care of the elderly, women and children.

**<><>DIPENDRA/VRINDAVAN/1154**

**BISHAL DP-I 20.03.2026**

**HEAVY INDUSTRIES - MAGNET MANUFACTURING**

The Ministry of Heavy Industries has invited global bids for setting up integrated Sintered NdFeB Rare Earth Permanent Magnet manufacturing facilities with a total capacity of 6 thousand metric tonnes per annum under the Scheme to Promote Manufacturing of Sintered Rare Earth Permanent Magnets. The Ministry informed that the bidding process will be conducted online through a transparent two-stage Least Cost System on the Central Public Procurement Portal. Tender documents are available from today, while the last date for submission of bids is 28th May. Technical bids will be opened on 29th May, and a pre-bid conference is scheduled for 7th April.

It added that the scheme, approved by the Union Cabinet chaired by Prime Minister Narendra Modi in November last year, has a financial outlay

of over 7 thousand two hundred crore rupees. It aims to develop domestic manufacturing capacity for rare earth permanent magnets and strengthen India's position in the global market. Selected beneficiaries will be eligible for capital subsidy and sales-linked incentives under the scheme, along with a limited assured supply of raw material from IREL (India) Ltd. Rare Earth Permanent Magnets are critical components used in electric vehicles, wind energy, electronics, aerospace and defence sectors. The initiative is expected to boost self-reliance and reduce import dependence in this strategic segment.

**<><>BHANU/ROHAN/1045HRS**

**SHUKLA MP-I 20.03.2026**

**MEA- BRIEFING**

India has expressed concern at the recent attacks on energy installations across the Gulf region, terming them deeply disturbing. In response to media queries regarding attacks against energy infrastructure in the Gulf region, External Affairs Ministry spokesperson Randhir Jaiswal said, the attacks risk further destabilising an already uncertain global energy scenario. Mr Jaiswal said that such attacks are unacceptable and need to cease. Briefing media in New Delhi, External Affairs Ministry spokesperson said that energy supply remains a major concern, with shipping routes also being impacted. He said, LPG availability is under watch, adding that the government is prioritising domestic consumers while actively working to diversify energy sources. Mr. Jaiswal said, global leaders are in constant touch over the evolving situation in West Asia, and India has clearly conveyed its position on the issue. He added that energy assistance has been sought by neighbouring countries including Bangladesh, Sri Lanka and the Maldives.

**Byte- Randhir Jaiswal**

Talking about the Pakistani air strikes in Afghanistan, Mr Jaiswal said that India condemns such barbaric strikes which target civilian infrastructure and cause a lot of misery to people. Talking about US Director of National Intelligence Tulsi Gabbard's statement on Pakistan, the spokesperson said that Pakistan has a history of clandestine nuclear proliferation. He said, Pakistan poses a threat to the world because of their clandestine nuclear operations.

**Byte - Randhir Jaiswal**

On seafarers in the Strait of Hormuz, Mr Jaiswal stated that India has a large community of seafarers, and 90 percent of Indian seafaring community workers serve global commercial shipping. He said, India has 22 ships in the Strait of Hormuz with 611 seafarers. He assured that India is in touch with their companies and several seafarers have also come back.

**Byte - Randhir Jaiswal**

On students stranded in Iran, Mr Jaiswal informed that there are a large number of students, including girls from Kashmir, who are studying medical education in Iran. He said, India is trying its best to help them. He stressed that all Indian nationals who desire to cross Iran's land border must first get in touch with Indian embassy in Iran so that the process is smooth. He expressed hope that over the next few days, all of them will be coming back home. On Chabahar port, Mr Jaiswal said, US side has given guidance extending the conditional sanctions waiver for Chabahar Port until 26th of April. He said, the government remains engaged with all concerned in order to address the implications of these developments. Replying to a query on six Ukrainians and one American citizen detained by NIA, the spokesperson said, it is a legal matter and relevant government agencies are investigating it. He said, they have received a consular access request and these will be addressed keeping in mind the legal requirements that are involved in the case.

**SHUKLA MP-I 20.03.2026**

**IMD- WEATHER**

The India Meteorological Department (IMD) forecast heavy to very heavy rainfall over Sub Himalayan West Bengal and Sikkim today. IMD has predicted heavy rainfall over Himachal Pradesh and Uttarakhand. The weather agency further predicted thunderstorms accompanied with hailstorm over Delhi, Haryana, Chandigarh, Bihar, Jharkhand, Madhya Pradesh, Odisha, Punjab and Uttar Pradesh. The Met Department has also forecast thunderstorm accompanied with Lightning over Coastal Karnataka, Tamil Nadu, Puducherry, Karaikal, Kerala, Mahe, and the North eastern part of the country.

**SHIVANG/0718**

**SHUKLA DP-I 20.03.2026**

**INDIGO-ADVISORY**

Indigo has issued a travel advisory for passengers in view of expected rainfall and thunderstorms over Delhi. In a social media post, the airline said that flight operations may be affected, and passengers could experience delays along with slower traffic to and from the airport. It has advised the travelers to check their flight status before leaving for the airport and to keep extra time in hand for their journey.

**SHIVANG/0925**

**SHUKLA DP-I 20.03.2026**

**NADDA- ORAL HEALTH**

Union Health & Family Welfare Minister J P Nadda has urged people to adopt better oral hygiene habits on the occasion of World Oral Health Day. In a social media post, Mr. Nadda emphasised the importance of simple practices such as proper brushing, limiting sugary foods, and going for regular dental check-ups to keep smiles strong and healthy. He also encouraged families to work together in building healthy habits for better oral health. The Minister said that good oral care not only keeps the smile bright but also supports overall well-being. The Health Minister urged the people to use the occasion to raise awareness and commit to maintaining good oral hygiene every day.

**<><>BHANU/ADITYA/1003HRS**

**BISHAL DP-II 20.03.2026**

**ISRAEL-IRAN- ATTACK**

Israel launched airstrikes on Tehran today as Iranians marked Nowruz, the Persian New Year, amid an escalating war. Explosions were reported around the capital, a day after Israel signaled it would avoid striking a major Iranian gas field. Iran, meanwhile, stepped up attacks on energy targets across the Gulf. Blasts were also heard in Dubai early today as air defenses intercepted incoming fire during Eid al-Fitr prayers. Iran continued firing missiles at Israel, with sirens sounding from Haifa to the Galilee and near the Lebanon border. At the United Nations, the Security Council held an emergency meeting yesterday, where Gulf nations urged Iran to halt its attacks. Strikes across the region have continued, with Saudi Arabia, Qatar, Kuwait and the United Arab Emirates reporting hits on key energy facilities. Ships in nearby waters have also been targeted. The

UAE said it disrupted a network linked to Hezbollah and Iran, accusing it of plotting operations that could threaten financial stability.

**JPG/PTI/1140HRS**

**BISHAL::SUMIT DP-I 20.03.2026**

**NATIONAL PARA ATHLETICS**

Tingong Wangpan from Longding District won the Gold Medal in the Men's 100 metre T35 category, representing Arunachal Pradesh at the ongoing 24th Senior National Para Athletics Championship 2026, in Bhubaneswar. The Arunachal Pradesh Para Athletics Team departed for the Championships with a 22-members on 17 March. The event will continue till 21st of this month.

**KENYUM ANGO/ITANAGAR/MAIL/1001**